ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
గురువారం 27, జులై 2023 8 పేజీలు

## రైతులు ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడాలి

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త
జిల్లాలో రైతులు ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

2 లో..

## ప్రజలు పౌర హక్కులు, అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :**
ప్రజలు పౌర హక్కులు, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటి చట్టంపై అవగాహన ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ మంచిర్యాల, బెల్లంపల్లి ఏసిపిలు తిరుపతిరెడ్డి, సదయ్య, మంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటిపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అధికారులు కమిటీ సభ్యులతో సమీక్ష సవవేశం నిర్వహించారు.

6లో...




వివరాలు 2 లో..

జల దిగ్బంధంలో చాలా గ్రామాలు...

## కర్షకునికి శాపంగా మారిన... పెన్‌గంగా

- ఒక ఎకరాకి 30వేల వరకు నష్టం., నష్టాన్ని అంచనా వేస్తున్న ప్రభుత్వ అధికారులు
- పత్తి, సోయ కంది చేళ్ళు నీటమునిగాయి వరి పొల్లాల్లో ఇసుక మేటలు వేసాయి



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
ప్రకృతి ప్రకోపం రైతన్నను ఆగం చేసింది. ఆరుగాలం కష్టంచిన రైతు శ్రమ వర్షార్పణమైంది. రైతు కంట కన్నీరే మిగిలింది. ఋతుపవనాల ఆలస్యం వల్ల ముందుగా విత్తిన గింజలు భానుడి ప్రతాపానికి మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేసిన పంట భారీ వర్షాలు ధ్వంసం చేశాయి. వరిపోలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. పెన్‌గంగాకు ఇరువైపుల ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పంట వేసిన కౌలు రైతులు లభోదిభోమంటున్నారు.పంటలు నష్టపోయి అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకుండా ఎలా బ్రతకాలో కూడా అర్థం కాని స్థితిలో దీనంగా ఉంది వారి పరిస్థితి కర్షకునికి కొలుకోలేని దెబ్బ తగిలింది.
వందలాది గ్రామాలు ఇంకా జలదిగ్బందంలోనే ఉన్నాయి. చాలా ఇల్ల గోడలు వరద నీటిలో తడవడం వల్ల కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. కొన్ని పూరీగుడిసేలు కూలిపోయాయి. వరదల కారణాంగా రోడ్లు తెగిపోయి రాకపోకలు స్తంభించాయి. చాలా గ్రామాల ప్రజల పరిస్థితి దయనీయంగా ఉంది.





పోలీసు కమీషనర్ రెమా రాజేశ్వరి

## అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావద్దు

- ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే 100కు డయల్ చేయండి
- పోలీసు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుంది

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*
గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమీషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రావద్దని రామగుండం పోలీసు కమీషనర్ రెమా రాజేశ్వరి కోరారు. మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

2లో...

## ప్రజల ఐక్యతకు ప్రతీక పీర్ల పండుగ పీర్ల పండుగ



- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి
- తెలంగాణ రాష్ట్రంలో ప్రఖ్యాత రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని దర్శించుకున్న ఎస్పీ
- కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగ పీర్ల పండుగ
- మొహరం పండుగ సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

వివరాలు 2 లో..



# గ్రామంలోని ప్రజల ఐక్యతకు ప్రతీక రుయ్యాడి పీర్ల పండుగ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన పీర్ల పండుగ నిర్వహించే దైవస్థానాలలో ప్రసిద్ధిగాంచిన రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ దైవ క్షేత్రాన్ని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు, మాజీ విజయ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి ఘన స్వాగతం పలికి డప్పు వాయిద్యాలు నడుమ ఆహ్వానించారు. తదుపరి దైవ స్థానాన్ని దర్శించుకొని జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యతగా ఉండి పీర్ల పండుగను నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఈ రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ దైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం ఆనందకరంగా




ఉందని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న మొహరం పండుగ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారనే ఉద్దేశంతో అన్ని రకాల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రజలందరూ ఇలాగే ఐక్యంగా ఉంటూ దైవాశిస్సులతో యువత విద్యారంగంలో, ప్రజలు వ్యవసాయంలో, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ రానున్న మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ గ్రామీణ సీఐ ఐ సైదారావు, తలమడుగు ఎస్సై ధనశ్రీ, గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

# కర్షకునికి శాపంగా మారిన పెన్‌గంగా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ప్రకృతి ప్రకోపం రైతన్నను ఆగం చేసింది. ఆరుగాలం కష్టించిన రైతు శ్రమ వర్షార్పణమైంది. రైతు కంట కన్నీరే మిగిలింది. ఋతుపవనాల ఆలస్యం వల్ల ముందుగా విత్తిన గింజలు భానుడి ప్రతాపానికి మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేసిన పంట భారీ వర్షాలు ధ్వంసం చేశాయి. వరిపొలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. పెన్‌గంగాకు ఇరువైపుల ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పంట వేసిన కౌలు రైతులు లబోదిబోమంటున్నారు. పంటలు నష్టపోయి అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకుండా ఎలా బ్రతకాలో కూడా అర్థం కాని స్థితిలో దీనంగా ఉంది వారి పరిస్థితి కర్షకునికి కోలుకోలేని దెబ్బ



తగిలింది.

**-జలదిగ్బంధంలో చాలా గ్రామాలు...**

వందలాది గ్రామాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. చాలా ఇల్ల గోడలు వరద నీటిలో తడవడం వల్ల కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. కొన్ని పూరీగుడిసేలు కూలిపోయాయి. వరదల కారణాంగా రోడ్లు తెగిపోయి రాకపోకలు స్తంభించాయి. చాలా గ్రామాల ప్రజల పరిస్థితి దయనీయంగా ఉంది. కరెంట్ లేక బయటకు వెళ్ళలేని పరిస్థితి, విష పురుగులతో సహవాసం చేయాల్సి వస్తుందని వాపోయిన పరిస్థితి, ఎటు నుంచి ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితిలో చాలా గ్రామాలు ఉన్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. నిత్యావసరాలకు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**-ప్రభుత్వం రైతులను, వరద బాధితులను ఆదుకోవాలి...**

పంటలు నష్టపోయిన రైతులు, వరదలో చిక్కుకొని ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మమ్మల్ని ఆదుకోవాలి, ప్రభుత్వ అధికారులు నష్టపోయిన వారి పంటలను, గ్రామాలను, త్వరలో సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందించాలని వారు కోరుతున్నారు.

# అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకి రావద్దు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమీషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రావద్దని రామగుండం పోలీసు కమీషనర్ రెమా రాజేశ్వరి కోరారు. మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్‌చేసి పోలీసువారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాగల 48 గంటల్లో మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కావున ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రాకూడదని సీపీ తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీసు కమీషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత, ప్రాణరక్షణను దృష్టిలో పెట్టుకుని డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని సాధారణ పరిస్థితి వచ్చే వరకు సూచించిన ప్రాంతాలకు ప్రజలు వెళ్లకూడదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసుశాఖపరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజార్వయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని, చెట్లకింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ ముట్టుకోకూడద న్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా చెరువులోకి నాళాలు, డ్యామ్స్, వాటర్‌ఫాల్స్ లేదా చేపల వేటకు గానివెళ్లకూడదని అత్య వసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావా లన్నారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్అండ్‌బి వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్డు తెగిపోయినా ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారికేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకుని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు. వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహన దారులు ప్రయాణించేటప్పుడు గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకుని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్నచిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయవద్దని సూచించారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని వారి సూచనలు, సలహాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## చిరుమర్రి రమణయ్యకు మాతృ వియోగం, పలువురి పరామర్శ

వేములపల్లి, జూలై 26 ప్రభాతవార్త

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుమర్రి రమణయ్య మాతృమూర్తి చిరుమ ర్రి దేవకమ్మ(90) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్ రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ స్థానిక నాయకులతో కలిసి దేవకమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు

## రైతులు ఆర్థికంగా
# బలపడేందుకు తోడ్పడాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో రైతులు ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో టాటా ట్రస్ట్ తెలంగాణ రీజనల్ మేనేజర్ భగీరథ గోప్, సుస్మిత (ఢిల్లీ), చితోరే (ముంబై)లు జిల్లా కలెక్టర్‌ను కలిసి జిల్లాలోని కౌటాల, ఆసిఫాబాద్, వాంకిడి మండలాలలోని గ్రామాలలో వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులపై అధ్యాయనం చేసి పరిష్కారం కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమలలో ఆర్థికంగా బలపడేందుకు టాటా ట్రస్ట్ ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వాసు, పద్మాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మారని విద్యుత్ అధికారుల
# పనితీరుతో రైతుల పరేషాన్

### వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరా కట్

మాడ్గులపల్లి, జూలై 26 ప్రభాతవార్త





వానకాలం సీజన్ ప్రారంభమై మాసం రోజులు గడిచిపోయినప్పటికీ వరుణ దేవుడు కరుణించకోవడంతో ఆందోళన చెందుతున్న రైతులకు మూలిగే నక్కమీద తాటికాయపడ్డ చందంగా మారింది. విద్యుత్ అధికారుల పనితీరు మాడ్గులపల్లి మండలం సీత్యాతండా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మంగాపురం ఫీడర్ ఛానల్‌ఖు వెళ్లే విద్యుత్ తీగలపై బొమ్మకల్లు సమీపంలో తాటి మట్టపడడంతో విద్యుత్ తీగలు తెగి నేలమీదపడ్డాయి. గమనించిన రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరెంటు తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ సిబ్బంది ప్రాధేయ పడినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తున్నారని బొమ్మ కల్లు గ్రామానికి చెందిన రైతు మాచర్ల సైదులు పోయిందన్నారు. బోరు బావుల సహాయంతో సాగుచేసిన నారుమళ్లు ముదిరిపోకుండా నాట్లు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తెగిపడిన విద్యుత్ తీగలను మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# మాడ్గులపల్లిలో మోడల్ స్కూల్, సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలి

మాడ్గులపల్లి, జూలై 26 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రం మాడ్గులపల్లి మండల కేంద్రానికి చేరుకోగా ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలపడం జరిగింది. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కుక్కడం కెజిబివిలో లెక్చరర్ పోస్టులను పూర్తిస్థాయిలో నిర్మించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్నాక్స్ పోషకాహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని ఈనెల 31న జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నూతన మండలం ఏర్పడి 7ఏండ్లు అయినా ఇంతవరకు మోడల్ స్కూల్, హాస్టల్ లేకపోవడం బాధాకరమన్నారు.

నిర్మల్ వార్త

# బీజేపీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డా.పడకంటి రమాదేవి**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

భారతీయ జనతాపార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. బుధవారం రోజు పార్టీ నాయకులతో కలిసి చర్చించారు. గతంలో భైంసా పట్టణ మాజీ అధ్యక్షులు గాలి రవి క్రమశిక్షణ రహిత కారణంగా విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతట పార్టీ సిద్దాంతాల కోసం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ ఇంచార్జి మ్యాన మహేష్, జిల్లా ప్రధాన కార్య దర్శులు పడిపల్లి గంగాదర్, మెడిసెమ్మ రాజు, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్య క్షులు వై.మల్లీశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో టి 30 టికెట్ అమలు

**- డిపో మేనేజర్ సాయన్న**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ఆర్టీసీలో రోజు రోజుకు కొత్తకొత్త వినూత్న ప్రయోగాలను ఆచరిస్తూ ప్రవేశపెడుతుందని నిర్మల్ ఆర్టీసీ డిపోమేనేజర్ సాయన్న అన్నారు. నేటి నుంచి టి 30 టికెట్ అమలులోకి వస్తుందని, ఇది 30 కిలోమీటర్ల వరకు కేవలం 50 రూపాయలు చెల్లించి రానుపోను ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మహిళలకు, పురుషులకు వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా 30 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయవచ్చని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఇంతకు ముందు టి9 టికెట్ మహిళలకు పురుషులు, వృద్దులే ఉండెను. అది కూడా నేటి నుంచి వయసుతో నిమిత్తం లేకుండా మహిళలకు, పురుషులకు కూడా వర్తిస్తుందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. అన్ని పల్లె వెలుగులో ఇది వర్తిస్తుందని, టి 30 టికెట్ కండక్టర్ వద్ద లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆదివాసీలకు రక్షణ కల్పించాలి

*కడెం, ప్రభాతవార్త :*




మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై దాడులు మహిళలపై అత్యాచారాలు ఆకృత్యాలను ఆపాలని మణిపూర్ మహిళలపై అమానుషకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ దాడులను అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మహిళలపై అత్యాచారం హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటియుసీ జిల్లా మండల నాయకులు బుక్య రమేష్, కోటయ్యా, శ్రీనివాస్, సిపిఐ ఏఐటియుసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుకు పూర్తి మరమ్మత్తులు చేయాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



కడెం ప్రాజెక్టుకు పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టి ఆధునీకరించాలని మాజీ ఏపీపీఎస్సీ సభ్యుడు పైడిపల్లి రవీంధర్‌రావు అన్నారు. బుధవారం రోజున కడెం ప్రాజెక్టును సందర్శించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధుల వైఫల్యం వల్ల ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం సదర్మాట్ రైతాంగం సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కడెం ప్రాజెక్టుకు మేలు చేకూర్చాలని ఉద్దేశంతో 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోని కుప్టి ప్రాజెక్ట నిర్మించాలని జీవో తీసుకువచ్చామని, ప్రాజెక్టు పూర్తి అయితే కడెంకు వరదల ముప్పు ఉండదని అన్నారు. కడెం ప్రాజెక్టు వరదగేట్లను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టేలా సీఎం కేసీఆర్ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అలెగ్జాండర్ రంగారావు, కోల గంగన్న, రాపర్తి లక్ష్మణ్, ఎంపిటిసి రమేష్ తదితరులు ఉన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

*కెరమెరి, ప్రభాతవార్త*

కెరమెరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్వీప్రసాద్ ఉచిత నేత్ర శిభిరంను సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ మార్కెట్ చైరెమన్ దశరథ్ రాజేశ్వర్**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రపంచ ప్రఖ్యాతగాంచిన ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కూచాడి భాస్కర్‌రావు గ్రామీణ వైద్యం, బడుగు, బలహీనవర్గాలతో పాటు మండల ప్రజలకు పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు అందించాలన్న ఉద్దేశంతో ఆసుపత్రిని ప్రారంభించినట్లు మాజీ మార్కెట్ చైరెమన్ దశరథ్ రాజేశ్వర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కుభీర్ మండలానికి చేసిందేమీ లేదు

**- బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిల నాగేంధర్**

*కుభీర్, ప్రభాతవార్త :*



ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి కుభీర్ మండలానికి చేసింది ఏమీ లేదని బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిల నాగేంధర్ అన్నారు. ఈ మేరకు ఆయన వార్త పత్రిక ప్రతినిధితో మాట్లాడారు. కుభీర్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లాలన్న రోడ్డు సౌకర్యం సరిగా లేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. మండలంలోని పార్డి(బి) గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఆ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయని ఎమ్మెల్యే మండలాన్ని ఏం అభివృద్ధి పరుస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు మండల అభివృద్ధిని మరిచి అందినంత దోచుకుంటూ వారే అభివృద్ధి చెందుతున్నారని ఆరోపించారు. ముధోల్ ఎమ్మెల్యేకు కుభీర్ మండలంపై ఏమాత్రం ప్రేమ ఉన్న ప్రతీ గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అప్పుల ఊబిలో తెలంగాణ రాష్ట్రం

**- ధనికులుగా కల్వకుంట్ల కుటుంబం**

**- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్**

*కుభీర్, ప్రభాతవార్త :*




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్ల అప్పుచేసి అప్పుల తెలంగాణగా మార్చిందని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావు పటేల్ మండిపడ్డారు. పల్లె పల్లెకు బీజేపీ గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాలేగాం, వర్ని, కుప్టి గ్రామాలలో పర్యటించి గ్రామాలలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితబంధు, డబుల్‌బెడ్‌రూమ్ ఇతర ఏ సంక్షేమ పథకాలు అందాలంటే స్థానిక నాయకులకు ముడుపులు పట్టాల్సిందేనని ఆరోపించారు. అవినీతికి పాల్పడుతున్న రాజకీయ నాయకులను వచ్చే ఎన్నికలలో ప్రజలు బుద్ది చెప్తారని అన్నారు.

## కవ్వాల్ టైగర్ పునరావాసాలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

మండలంలోని రాంపూర్, మైసంపేట్ గ్రామస్థులకు కవ్వాల్ టైగర్ రిజర్వు పునరావాసంలో భాగంగా మద్దిపడగ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటినిర్మాణాలను పిసిసిఎఫ్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, లోకేష్ జైస్వాల్, ఎఫ్‌డిపిటి కవ్వాల్ టైగర్ రిజర్వ్ పి.వినోద్, మంచిర్యాల శివ ఆశిస్ సింగ్, జిల్లా అటవీ అధికారి, మంచిర్యాల భవాని శంకర్, అటవీ మండల అధికారి పరిశీలించి వెంటనే ఇంటి నిర్మాణాలను రోడ్డు పనులను నీటి సరఫరా, డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ తదుపరి గంగాపూర్ పథవాచ్‌టవర్‌కు వెళ్లి అటవీ జంతువుల ఆవాస ప్రాంతాన్ని అభివృద్ధి చేయవల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిత ఎఫ్ఆర్ఓ కడెం, పి.సిద్దార్థ డిఆర్‌వో పాండ్వాపూర్, ప్రకాష్ డిఆర్‌వో గంగాపూర్, సాజిద్ అలీం, రవి, సత్యనారాయణ, సూర్యనారాయణ, రాజు, ఫారెస్ట్ బీటు అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం తగదు

## ఉత్తమ్ మీద దుష్ప్రచారం అధికార పార్టీ మైండ్‌గేమ్

*తిప్పర్తి, జులై 26, ప్రభాతవార్త:*

మాజీ టిపిసిసి అధ్యక్షులు నల్లగొండ లోక్‌సభ సభ్యుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారని దుష్ప్రచారం చేయడం మంచిది కాదని నల్లగొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. రక్షణ శాఖలో నిర్వహిస్తున్న ఉన్నత ఉద్యోగం త్యాగం చేసి ప్రజాసేవ కొరకు రాజకీయాలలో అడుగుపెట్టినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొన సాగుతున్న సైనికుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు. పోటీ చేసిన ప్రథమ పర్యాయం ఓడిపోయినప్పటికీ ప్రజాక్షేత్రంలో లేని నిలిచి 5 పర్యాయాలు శాసన సభ్యునిగా ప్రస్తుతము నల్లగొండ లోక్‌సభ సభ్యునిగా విజయాలు సాధించి కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా సేవ చేస్తున్న నాయకుడిని పట్ల ఊహగానాలు వ్యాప్తి చేయడం అనైతిక చర్య అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే అతి తక్కువ స్థానాలు వచ్చిన సమయంలో కూడా ఒక జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలు కాంగ్రెస్ పార్టీ



గెలుచుకోవడం, భారతదేశంలోనే కేవలం నల్లగొండజిల్లాలో మాత్రమే. వ్యక్తిగతంగా నాయకుల పైన దుష్ప్ర చారం చేస్తూ రాజకీయాలను కలుషితం చేస్తున్న దుర్మార్గ చర్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, ఖండిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలు ఎటువంటి కుయుక్తులు ఆడు తున్న పడినప్పటికి రానున్న ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అందరూ ఐకమత్యంగా వ్యవహరించి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మట్టి కరిపించడం ఖాయమన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల నిరసన

*కోదాడ టౌన్, జూలై 26 ప్రభాతవార్త*



సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయితీ కార్మికులు వర్షంలో సైతం భోజనం చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ కార్మికుల సమ్మెనుద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికుల్లాగా జిపి కారి ్మకులకు కూడా రూ. 19500 వేతనాలు చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. నేడు నిర్వహించతలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్తయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, కొండలు, ఉష, స్వాతి, రామనాయడు, రాముడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని వినతి

*దేవరకొండ,26,జులై,ప్రభాతవార్త:*



మత్స్యకారులకు మత్స్యశాఖ నుండి కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని దేవరకొండ మత్స్య సహకార సంఘం నాయకులు బుధవారం నల్లగొండలోని మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7నెలలు కావస్తున్నా మత్స్యకారులకు కొత్త సభ్యత్వాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ,నష్టం జరిగేవిదంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇది తగదని, వెంటనే కొత్త సభ్యత్వాలు ఇవ్వాలని ,సొసైటీకి ,ప్రతి సభ్యుడికి,ప్రతి గడపకి తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేవిదంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చినవారిలో రాసమల్ల నాగయ్య, రెడ్డి శంకర్, తూటిపల్లి శ్రీనివాస్, శ్రీను, తదితరులు ఉన్నారు.

# బ్రాహ్మణేతర వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత సాహు మహారాజ్‌దే

*హాలియా, ప్రభాతవార్త, జూలై 26:*



బ్రాహ్మణేతర వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత చత్రపపతి సాహు మహారాజ్‌దేనని బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్ అన్నారు. బుధవారం అనుముల మండల బీఎస్పీ అధ్వర్యంలో హాలియాలోని పార్టీ కార్యాలయంలో చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనాడే పేద వర్గాల కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహానాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు తంగెళ్ల సత్యనారాయణ, ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, కుక్కమూడి ముత్యాలు, వలికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కోమటిరెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలి

*చిట్యాల రూరల్, జూలై 26 ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటరెడ్డి వెంకటరెడ్డిపై కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తప్పుడు విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ అన్నారు. ఎంపి వెంకటరెడ్డిపై విమర్శలు మానుకోకపోతే గ్రామాల్లో తిరగకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేసిన మీరు



వెంకటరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. వ్యక్తులను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పనిచేయలేదన్నారు. స్వార్థం కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనిల్‌కుమార్‌రెడ్డి వలన కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదన్నారు. ఇలాంటి నాయకులను పట్టించుకోకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# భాదిత కుటుంబాలను ఆదుకోవాలి

*చిట్యాల, జూలై 26 ప్రభాతవార్త*

గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చిట్యాల పురపాలిక పరిధిలోని 10వ వార్డులో దిగేశెట్ల భిక్షంకు చెందిన ఇళ్ల ప్రహారీ గోడ కూలిపోయింది. బుధవారం బిజెపి జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్ కూలిన గోడను పరిశీలించి మాట్లాడారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్లను అధికారులు వెంటనే గుర్తించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.



# సమ్మెలో సిబ్బంది.. చెత్త సేకరణకు సర్పంచ్

*చిట్యాల రూరల్, జూలై 26 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు సమ్మెలో ఉండడంతో చెత్త సేకరణకు సర్పంచ్ నడుం బిగించిన వైనమిది. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామపంచాయితీ సిబ్బంది 21 రోజులుగా సమ్మెలో ఉండడంతో గ్రామంలోని వీధులు, ఇళ్లలో చెత్త పేరుకుపోయింది. చెత్త తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ రావడం లేదంటూ ప్రజల నుండి ఒత్తిడి పెరగడంతో బుధవారం సేకరణకు సర్పంచ్ కక్కిరేణి బొందయ్య నడుం బిగించారు. ట్రాక్టర్‌ను స్వయంగా నడుపుతూ వీధుల గుండా వెళ్లి చెత్త సేకరించారు. సేకరించిన చెత్తను గ్రామ శివారులోని డంపింగ్ యార్డుకు తరలించారు.

# కళాకారునికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త*



తన నైపుణ్యంతో బొమ్మలను, చేతిరాతలను అద్భుతంగా వ్రాసే కళాకారులకు ఎటువంటి ఆపద వచ్చినా నేనున్నాని భరోసా కల్పిస్తూ ఆర్టిస్ట్ కళాకారులకు ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉంటానని భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు.నార్కట్‌పల్లికి చెందిన వెంకట్ ఆర్ట్స్ కళాకారుడు చింత వెంకట్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగి అనారోగ్యంతో ఇంటివద్దనే ఉంటున్న ఆయనను పల్లపు బుద్ధుడు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆయనకు తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో శ్రీను ఆర్ట్స్, సుధా ఆర్ట్స్, మదన్ ఆర్ట్స్, భీమా ఆర్ట్స్, స్వామి ఆర్ట్స్, నరేష్ ఆర్ట్స్ మరియు కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డికి నివాళులు అర్పించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, జూలై 26 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుజ్జుల లింగారెడ్డి అకాల మరణం చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు యెల్లెందుల కిట్టు, చిక్కుళ్ళ శివ, మేడి రమేశ్, వడ్డె శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల మధు, రామ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో నేత్రదానం

కోదాడ రూరల్, జూలై 26 ప్రభాతవార్త

నేత్రదానం వలన కంటి చూపు కోల్పోయిన కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కోదాడ స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం కోదాడ పరిధిలోని లక్ష్మీపురం కాలనీకి చెందిన వంగవీటి చక్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందింది. వెంటనే విషయం తెలుసుకున్న స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు వారి కుటుంబ సభ్యుల నేత్రాలను చూపు లేని వారికి దానం చేయా లని కోరారు. వారి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి చక్రమ్మ నేత్రాలను సూకరించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశంలో ఎంతో మంది కంటి చూపు లేకుండా బాధపడుతున్నారని మరణం అనంతరం నేత్రదానం వలన కంటి చూపు కోల్పోయిన వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, ట్రస్టు సభ్యులు పుల్లకండం సాంబశివరావు, జగిని ప్రసాద్, కుటుంబ సభ్యులు వంగవేటి ప్రసాద్, పుల్లయ్య, అర్వపల్లి పుష్పావతి, వంగవేటి వెంకటనారాయణ, సత్యనారాయణ, కందిబండ నాగేశ్వర రావు, అర్వపల్లి నాగేందర్, వంగవేటి నాని, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఎడతెరుపు లేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ టౌన్, జూలై 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని 27, 33 వార్డులను కలుపుకుని ఉన్న ఎర్రకుంట వాగు బ్రిడ్జికి కొట్టుకువచ్చిన గుర్రపు డెక్క, సిల్ట్‌ను జెసిబి సహాయంతో తొలగించే పనులను అనంత గిరి రోడ్డులోని పెట్రోల్ బంక్ దగ్గర ఉన్నటువంటి గూనలలో ఇరుక్కు పోయిన చెత్త చెదారం తొలగించే పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణశాఖ వారి సమాచారం ప్రకారం మరో రెండు, మూడు రోజులు కూడా ఇలానే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఇబ్బంది జరగకుండా సమస్యలు ఎదురు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ శాఖ వారిని 83744 50353 నెంబర్‌లో సంప్రదించాలని, తప్పనిసరి అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎస్‌కె షాబుద్దీన్, మాజీ కౌన్సిలర్ ఎండి ఉద్దండు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగమే కార్గిల్ విజయ్ దివస్

కోదాడ టౌన్, జూలై 26 ప్రభాతవార్త



దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నామని పలు వురు వాసవి యూత్ క్లబ్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న కల్నల్ సంతోష్‌బాబు, నాయక్ గోపయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐవివో కార్యాలయంలో దేశం పట్ల సైనికుల పట్ల వాసవి యూత్ క్లబ్ సభ్యులకు వారికున్న గౌరవానికి నిదర్శనంగా విశిష్ట సేవలు అందించి మాజీ సైనికులకు ఐవివో స్టేట్ ప్రెసిడెంట్ విజ్జిని రవీందర్‌రావు, అర్జున అవార్డు పొందిన స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసూదన్ చౌదరి, మాజీ సైనికులకు వాసవి యూత్ క్లబ్ రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, మెమొంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్‌కుమార్, సెక్రటరీ ఉప్పల నవీన్, కోశాధికారి యాదా కిరణ్, జోన్ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీనర్సయ్య, భరత్‌చంద్ర, అనంత చక్రవర్తి, పైడిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, జూలై 26 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. చాలీ చాలని వేతనాలతో దశాబ్దాల తరబడి పనిచేస్తున్నందున వారి సర్వీస్‌ను క్రమ బద్ధీకరించి వేతనాలను పెంచాలని కోరారు. గత నెల రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. వయస్సు మీద పడుతున్న నేపథ్యంలో సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు.

## కలెక్టర్ ఆదేశంతో బిసి కాలనీలో భగీరథ నీళ్లు సరఫరా

అనంతగిరి, జూలై 26 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బిసి కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను వెంటనే మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మిషన్ భగీరథ అధికారులు మండల కేంద్రంలోని బిసి కాలనీలో నీటి సమస్యలను గుర్తించి మిషన్ భగీరథ నీటిని విడుదల చేశారు. నీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పరిష్కరించిన ందుకు గానున కలెక్టర్‌కు సర్పంచ్ వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయశ్రీ, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, మిషన్ భగీరథ డీఈ దేవభిక్షం, ఏఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లను తిరిగి నియమించాలి

నడిగూడెం, జూలై 26 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్లను తిరిగి నియమించాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో పారిశుద్య పనులు స్తంభించి పోయాయన్నారు. వర్షాలు కురుస్తుండడంతో పారిశుద్య పనులు తీవ్ర వేశాయన్నారు. 2021లో ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించిందన్నారు. నాటి నుండి గ్రామపంచాయితీ పారిశుద్య కార్మికులే ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్య పనులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం కార్మికులు సమ్మెలో ఉండడంతో పాఠశాలల్లో పారిశుద్య పనులు నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి తిరిగి స్కావెంజర్లను నియమించాలని సతీష్ డిమాండ్ చేశారు.

## రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :




రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిజిటల్ వ్యవసాయ మిషన్ ద్వారా రైతుల ప్రయోజనాలు రక్షించడానికి మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తనం నుండి మార్కెట్ విధానం నూతన ఒరవడిని సృష్టించిందన్నారు. ఈ మిషన్ రైతుల జీవన స్థితిగతులను మెరుగపరిచిందని అన్నారు. ఆధునిక డిజిటల్ పరిజ్ఞానంతో కేంద్రం రైతులకు సాధికారత కల్పించారని గుర్తు చేశారు. డిజిటల్ సాంకేతిక జరిజ్ఞానం అమలుతో దళారుల నుంచి విముక్తి కలిగిందని అన్నారు. దీంతో మధ్య దళారీల దోపిడి నుండి రైతులు బయటపడ్డారని అన్నారు. డిజిటల్ విప్లవంతో రైతులు బ్యాంకులను సందర్శించాల్సిన అవసరం లేదని, ఇప్పుడు ప్రతి బ్యాంకు నుండి ఎస్‌టీసీ పొంది ఇబ్బందుల నుండి విముక్తి కలిగిందన్నారు. దీంతో మధ్య దళారీల దోపిడి నుండి రైతులు బయటపడ్డారని అన్నారు. డిజిటల్ విప్లవంతో రైతులు బ్యాంకులను సందర్శించాల్సిన అవసరం లేదని, ఇప్పుడు ప్రతీ బ్యాంకు నుండి ఎన్‌టీసీ పొంది ఇబ్బందుల నుండి విముక్తి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, సెర్ల మురళీధర్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ, మండల అధ్యక్షులు మద్దెల శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి

... ఏఈఓ సృజన

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



అర్హులైన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకో వాలని ఏఈఓ సృజన తెలిపారు. జూన్ 19లోపు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతు భీమాకు అర్హులు అని చెప్పారు. కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో అర్హులై ఉండి ఇంకా రైతు బంధు కోసం నమోదు చేసుకుని రైతుల వివరాలను ఉప సర్పంచ్ పెంటయ్యకు అందించినట్లు తెలిపారు. ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, నామిని ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్‌లను రైతు భీమా ఫారానికి జతచేసి స్వయంగా ఏఈఓలు అందజేయాలని సూచించారు. అనంతరం రైతు భీమాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ భీమా పథకం రైతు కుటుంబాలకు ఎంతో ధీమా ఇస్తుందని, ఈ పథకం కింద ఎవరైనా రైతులు మృతిచెందితే బాధిత కుటుంబంలో నామినికి ఉన్న వారి బ్యాంకు ఖాతాలో 5 లక్షల రూపాయలు జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

హాలియా, ప్రభాతవార్త, జూలై 26:

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల దాటికి అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన ఏర్పుల ధనలక్ష్మి రేకులతో కూడిన ఇల్లు కూలిపోయింది. రోజు వారి కూలీ పని చేసే తను ఇల్లు కూలిపోవడంతో నష్టపరిహారం ఇప్పించి గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మించుకొనుటకు అర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు ఏర్పుల ధనలక్ష్మి బుధవారం అనుముల తహసీల్దార్ మంగాకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఆదిలాబాద్ వార్త

# మండలంలో పీరీల సందడి



**-మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు**

**-వందలాదిగా తరలిస్తున్న భక్తులు**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మొహరం పండుగను పురస్కరించుకొని తలమడుగు మండల కేంద్రంలో బుధవారం పంజాలుగా పిలుచుకునే మూడు పీరీలు భక్తులకు ఉదయం తెల్లవారుజామునే 4గంటలకు దర్శనమిచ్చాయి. వీటిని చూడటానికి స్థానిక గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుంచి కూడా దర్శించుకోవడానికి భక్తులు విచ్చేసి వారి వారి మొక్కులను మొక్కుకున్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా తలమడుగు గ్రామంలో కొత్త పీరిని కట్టడం జరిగింది. అప్పటి నుంచి గుట్టపై ఈ పీరీ భక్తులందరినీ వెంట పెట్టుకొని అక్కడికి వెళ్లి కాసేపు ఆడుతూ వస్తుంది. తలమడుగు గ్రామంలో ఒక స్పెషల్ డేగా యూత్ వాళ్లు పెట్టుకొని ఆ సవారి వెంటనే అందరూ దాదాపుగా తలమడుగు గ్రామం నుంచి దాదాపు మూడు 3కిలో మీటర్ల వరకు సవారిని ఎత్తుకొని నడుస్తూ యువకులు అచ్చేయిదుల అచ్చేయిదుల అని నినాదాలు ఒరెత్తించి కాలినడకన నడుస్తూ అందమైన గుట్టపై ప్రకృతి ఒడిలో ఆదర్గాను దర్శించుకోవడం వల్ల అంత మంచి జరుగుతుందని స్థానికులు నమ్ముతారు.

## నివాళులర్పించిన జనసేన నాయకులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



కార్గిల్ దివస్‌ను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలోని అమరుల స్తూపానికి జనసేన నాయకులు రాకేష్ ఘనంగా నివాళులర్పించారు. భారతదేశ కోసం సైనికులు ఎంతో మంది అమరవీరులకు భారతదేశం రుణపడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్రం లోకేష్, సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పవనచంద్ర అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదు ప్రక్రియపై బీఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఫారం-6 ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఓటరు నమోదులో మార్పులు, చేర్పులు, సవరణలు ఏవిధంగా చేయాలి అనే అంశాలపై అవగాహస కల్పించి, ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గుడిహత్నూర్ ఆర్ఐ భాగ్యలక్ష్మి, నేరడిగొండ ఆర్ఐ నాగోరావు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలులో 61 సంవత్సరాలు పైబడిన వారికి కాకుండా 50 సంవత్స రాలు వయస్సు ఉన్న వారికి వారసులకు ఉద్యోగం కల్పించుట, ఎన్నో ఏండ్ల నుంచి వారసులే వీఆర్ఏ ఉద్యోగం చేస్తూ ఉన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన జీఓ 81వల్ల లబ్ధి పొందలేక పోతున్నారు. ఎన్నో కుటుంబాలు ఈ ఉద్యోగంపై ఆధారపడి జీవిస్తున్నారు. 50 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగం కల్పించాలని బుధవారం తలమడుగు మండల తహసీల్దార్ వనజరెడ్డికి వినతి పత్రాన్ని వీఆర్ఏలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగన్న, లింగన్న, సుగునబాయి, కిష్టన్న, మారుతి, గంగన్న, నారాయణలు ఉన్నారు.


## అక్రమ బెల్ట్ షాపులను మూయించాలని ఎమ్మెల్యే కోరిన నాయకులు

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

విచ్చలవిడిగా అక్రమ బెల్ట్ షాపులు నడిపిస్తున్న యాజమాన్యంపైన కఠిన చర్యలు తీసుకోవాలని తడుందెబ్బ, మానవ హక్కుల వేదిక నాయకులు కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను కోరారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వివిధ దుకాణంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడుతున్న నేపథ్యంలో తుడుందెబ్బ, మానవ హక్కుల వేదిక నాయకులు కలిసి అక్రమ బెల్ట్‌షాపులలో తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం సీసాలను ఆక్రమించి పోలీసు వారికి అప్పగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ స్పందిస్తూ ఎవరైనా ఎంతటి వారైనా అక్రమ బెల్ట్ షాపులను నడిపిస్తే వారిపైన కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కంబ్లే అతిష్, ఆదివాసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాక్ ఆనంద్‌రావు, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జగ్నక్ భరత్, విద్యార్థి సంఘం నాయకులు చిత్రు, మెస్రం భారత్, హన్మంతు, లచ్చు, గెడం భారత్, భీంరావు, రమేశ్, జలిం పాల్గొన్నారు.

## ప్రజలు పౌర హక్కులు, అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :**

ప్రజలు పౌర హక్కులు, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటి చట్టంపై అవగాహన ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ మంచిర్యాల, బెల్లంపల్లి ఏసిపిలు తిరుపతిరెడ్డి, సదయ్య, మంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి ఎస్సి, ఎస్టి అట్రాసిటిపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అధికారులు కమిటీ సభ్యులతో సమీక్ష సవవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని చట్టంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని , ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2016లో జిల్ల ఏర్పాటు అనంతరం ఇప్పటి వరకు 2012 నుంచి 2022 వరకు వివిధ కేసులలో 422 మంది బాధితులకు 4 కోట్ల 45 లక్షల 94 వేల 750 రూపాయల పరిహారం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు మామిడిగూడెం గ్రామంలో అంతర్గత రహదారి నిర్మాణాన్ని నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దండేపల్లి ఎస్సి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించి అత్యవసరమైన మరమ్మత్తుల చర్యలు చేపడుతామని తెలిపారు. ఎస్సి, ఎస్టి బిసి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, మెనూ ప్రకారం భోజనం, పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాల పరిశుభ్రత చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో పంచాయతీరాజ్, పోలీసు, రెవెన్యూ, అటవీ, ఆరోగ్య, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని, రాజస్వ మండల అధికారి ఈ మేరకు పర్యవేక్షించాలని, ఆయామండలాల తహసిల్దార్ల సమన్వయంతో గ్రామసభల వివరాలు అందరికీ తెలిసే విధంగా నిర్ధిష్ట సమయానికి ముందు నుంచి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పురపాలక సంఘాల పరిధిలోఉ సివిల్ రైట్స్ డే సభలను నిర్వహించడం కమీషనర్లు బాధ్యతగా తీసుకోవాలని, ఈ సభలకు అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణతో పాటు ఎఫ్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సంబందిత ఎస్‌హెచ్‌ఓలు సిఐలు, ఎస్సైల సమన్వయంతో విచారణ ప్రక్రియ వేగంగా జరుపుతామని, విచారణలో ఆలస్యం జరిగితే నేరుగా ఏసీపీకీ గాని, తనకు గాని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, వయోజన విద్యాధికారి పురుషోత్తం, కమిటి సభ్యులు జిల్లపెల్లి వెంకటేష్, బచ్చల అంజయ్య, కె.సత్యనారాయణ, బి.లక్ష్మణ్, రేగుంట లింగయ్య, స్వచ్చంద సంస్థల ప్రతినిధి డి.మాధవన్, ఎం.సరోజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి సన్మానం




**బేల, ప్రభాతవార్త:**

ఇటీవల మండలంలోని బేల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కృష్ణకుమార్ బదిలీపై నిజామాబాద్‌కు వెళ్లారు. వారి స్థానంలో కొత్తగా రాధిక బాధ్యతలు స్వీకరించారు. వారిని బేల మండల కాంగ్రెస్ పార్టీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైజుల్ల ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ కాడే, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజయ్ గుండావార్, అఖిల్, శంకర్,మాజీ ఎంపీటీసీ గోపతి శంకర్ పాల్గొన్నారు.

## నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి


**బోథ్, ప్రభాతవార్త:**



మణిపూర్ సంఘటన నిందితులను వెంటనే శిక్షించి, బహిరంగంగా ఉరి తీయాలని అంబేద్కర్ సంఘం సభ్యులు అన్నారు. బుధవారం బోథ్ మండలం సొనాలలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల మణిపూర్‌లో జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునే సంఘటన జరిగిందో ఆ సంఘటన నిందితులను వెంటనే శిక్షించాల భారత మాత పేరుతో స్త్రీలను గౌరవిస్తారని, కానీ మణిపూర్‌లో ఆదివాసీ ఆడ బిడ్డలను అవమానిస్తూ వివస్త్రాలను చేసి సామూహిక అత్యాచారాలు చేయడం ప్రతి ఒక్కరూ తలదించుకొని సంఘటన అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఆడ బిడ్డలకు రక్షణ ఇవ్వలేకపోతున్నారని, ఆ రాష్ట్రంలో బీజేపీ సీఎం ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని అన్నారు. పార్లమెంట్‌లో ఈసంఘటనపై చర్చ జరపాలని, అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తుల రమేశ్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బౌద్ధ సంఘం మండల అధ్యక్షులు అమృత్‌రావ్ పాటిల్, సమాజ సేవకుడు మంగళపల్లి శేఖర్, ఎంఆర్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి లంక విజయ్, సంఘం సభ్యులు సోమన్న, కార్తీక్, మహేష్ పాల్గొన్నారు.

## దేశ సైనికులకు ఎప్పుడు దేశమంతా రుణపడి ఉండాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



సైనికుల పోరాటాలు ఎప్పటికీ మరు వలేనివని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్ 24 శుభాకాంక్షలు తెలియజేస్తూ అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లు సంజయ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనండి

## జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు, జూలై 26, ప్రభాతవార్త :**
ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గోదావరితో పాటు ములుగు జిల్లాలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఈ సమయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. అధికారులకు, పార్టీ శ్రేణులకు ఆమె బుధవారం ఫోన్ చేసి సహాయక చర్యలు సమన్వయంతో చేపటాలని తెలిపారు. మొదట ఆమె జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి తో ఫోన్‌లో మాట్లాడి ములుగు జిల్లాలోని వర్షాపాత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగపేట మండలం కుడుముల లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం సునిల్ కుమార్, కన్నాయి గూడెం సుబ్బుల సమ్మయ్య, వాజేడు రామ కృష్ణారెడ్డి, వెంకటాపురం రాంబాబు వంటి గోదావరి పరివాహక ప్రాంత మండలాలలో తీసుకోవాల్సిన పునరావాస చర్యల గురించి స్థానిక తహసీల్దార్లతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అదే విధంగా మండలాల్లోని వరద ముంపు ప్రాంతాలను గుర్తించి వారికి సహాయక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**వెంకటాపురం(నూగూరు), జూలై 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాత్రాపురం గ్రామానికి చెందిన గార నీలంకి చెందిన ఇల్లు మంగళవారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో దెబ్బదిన్న ఇల్లు కులడంతో కుటుంబం నిరాశ్రయులు అయ్యారు. ఇల్లు కుప్పకూలే ముందు శబ్ధాలు రావడంతో అప్రమత్తం అయిన కుటుంభసభ్యులు అందరు బయటికి రావడంతో ప్రాణాప్రాయం తప్పింది. పేద కుటుంబం అయిన మాకు ఇల్లే ఆదారం అని అది కోల్పోవడంతో కన్నీటిపర్యంతం అయ్యారు అధికారులు ప్రభుత్వం నుండి సాయం అందేలా కృషిచేయాలని కోరారు. ఓడబలిజసేవాసంఘం తరుపున గ్రామస్తులు అందరు కలిసి 10500 ఆర్దికసాయం ఆకుటుంబానికి అందజేశారు.

## ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

**- వారికి అన్ని విధాలుగా అండగా నిలిచిన స్థానిక కార్పొరేటర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్లోని ఎన్టీఆర్‌నగర్, సాయినగర్, బృందావన కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. జలదిగ్భందంలో చిక్కుకున్న కాలనీ వాసులకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ సాహసోపేతంగా వరద నీటిలో దిగి సహాయక సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు తరళించిన అనంతరం డివిజన్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో స్థానిక ప్రజలకు భోజన వసతితో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా ఉండగా నిలిచారు. వీరితోపాటు సహాయకచర్యల్లో ఏసీపీ బోనాల కిషన్, సిఐ ఎన్‌వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది దగ్గరుండి బాదితులను మానవత్వాన్ని చాటుకున్నారు

## మృతునికి కుటుంబానికి బియ్యం అందజేత



**దుగ్గొండి, జులై 26, ప్రభాతవార్త**
మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన నేదురి రవి అకాల మృతిచెందగా నిరుపేద కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని వంగేటి అశోక్‌కుమార్ 50 కేజీల బియ్యం అందించారు. గ్రామ ఎంపిటిసి చింత లావణ్య యుగేందర్ 3వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు చేయించిన సిఐ

**నెక్కొండ, జులై 26, ప్రభాతవార్త**
నెక్కొండ నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారిలో పెట్రల్ బంక్ దగ్గర భారీ వర్షాలతో కల్వార్టుకు ఇరు పక్కలా కోతలు పడి పెద్దపెద్ద గుంటలు ఏర్పడి బస్సులు, వాహనాలు వెళ్లకుండా తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నెక్కొండ సిఐ హతీరామ్ యుద్ద ప్రాతిపాదికన జేసీబీతో గుంతలను పూడ్చి దారిని ఏర్పాటు చేశారు. ఈ సహాయక చర్యల్లో పోలీస్ కానిస్టేబుల్లు సోమ్లానాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 31న ప్రాంతీయ సంఘ సహకార కళాశాల ఏర్పాటు భూమిపూజ

**- ఏర్పాట్లును పరిశీలించిన చీఫ్‌విప్**



**ప్రభాతవార్త- హన్మకొండ:**
ములుగురోడ్డులోని సునీల్ గార్డెన్స్‌లో ఈ నెల 31వ తేదిన ప్రాంతీయ సంఘ సహకార సంఘం కళాశాల ఏర్పాటుకు భూమి పూజకు సహకార వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రానున్న సందర్భంగా అట్టి ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ బుదవారం పరిశీలించారు. ఒక్కరి కోసం అందరు- అందరి కోసం ఒక్కరు అనేనినాదంతో జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల వారు సహకార సంఘాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కరికి ఒకరు అండగా నిలబడుతూ సహకార సంఘాలని బలోపేతం చేశారని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘాల విజ్ఞప్తి మేరకు సహకార కళాశాల ఏర్పాటు కొరకు మంత్రి వర్యులు నిరంజతన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ని కోరిన వెంటనే హన్మకొండ అంబేద్కర్ భవన్ ప్రక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున కళాశాల ఏర్పాటు కొరకు ఈనెల 15వ తేదిన భూమి పూజ కార్యక్రమం అనంతరం అంబేద్కర్ భవన్‌లో సహకార సంఘాల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు విజయలక్ష్మి, సురేందర్, నర్సింగ్, కల్పలత, సూపర్‌బజార్, ఎండి. జగన్మోహన్‌రావు, కల్పలత, సూపర్‌బజార్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ షఫీ, సహాకర సంఘ కళాశాల ప్రిన్సిపాల్ యాకుబ్, సహకార సంఘం పాల్గొన్నారు.

## లాల్‌బహుదూర్ కాలేజీలో వంతెనను సందర్శించిన దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త- హన్మకొండ:**
గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ములుగు రోడ్డులోని లాల్‌బహదూర్ కళాశాల నుండి నాలా ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ఆ దాటికి నాల వంతెన దెబ్బతిని ప్రమాదకరమైన స్థాయిలో ఉందని కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దృష్టికి తీసుకురాగా హుటాహుటిన సంఘటన స్థలాన్ని సందర్శించి వంతెనను పరిశీలించి అందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, డిహెచ్ రావు, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, సురేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి

**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఇంజనీరింగ్ ఇతర ప్రొఫేసనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హరిత కాకతీయ హోటల్‌లో జరిగే బీసీ నాయకులు సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో ఐఐటి ఎన్ఐటి త్రిబుల్ ఐటీ ఐఐఎంలలో సీటు సాధించిన బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజురియంబర్మెంట్ చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తాన్నాం అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే చదివే బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజులపై పెట్టిన పదివేల లోపు ర్యాకు నిబంధనలను ఆంక్షలను ఎత్తివేసి బీసీ విద్యార్థులకు కూడా ప్రభుత్వం పూర్తిగా ఫీజు రియంబర్స్మంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, నూతనకంటి ఆనందం, జితేందర్, యశ్వంత్‌యాదవ్, వినయ్‌చారి, వేణుచారి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో గుండెపోటుతో రైతు మృతి


**సింగిల్ విండో డైరెక్టర్‌కు పితృ వియోగం**

**వర్షాన్ని లెక్కచేయక అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్థులు**



**వెంకటాపూర్, జూలై 26, ప్రభాతవార్త :**
మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి ఐలయ్య (70) గుండెపోటుతో మంళవారం రాత్రి మరణించారు. అర్ధరాత్రి సమయంలో గుండెనొప్పి రావడంతో స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యుడి వద్ద ప్రథమ చికిత్స చేయించి పరకాల పట్టణానికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమారుడు కెటిపిపిలో విధులు నిర్వహిస్తుండగా, చిన్న కుమారుడు లక్ష్మీదేవిపేట పీసీఏసీఎస్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. ఐలయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బంధువులు, మిత్రులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## 31 ఫీట్లకు చేరిన రామప్ప నీటి మట్టం




**ములుగు, జూలై 26, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో ప్రధాన జలాశయం రామప్ప సరస్సు 31 ఫీట్లకు నీటి మట్టం చేరుకుంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రామప్ప చెరువులోకి నీరు వచ్చి చేరడంతో నీటి మట్టం పెరుగుతూ వచ్చింది. ఈ క్రమంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మేడి వాగు, రాళ్ల వాగు లు ఉప్పొంగి ప్రవహించడంతో వరద నీరు అధికంగా చేరుకుంది. కాగా మండలంలోని బూర్గుపేట గ్రామ శివారులోని మారేడుగొండ చెరువు నిండి బుధవారం ఉదయం మత్తడి పడుతుంది.

## వాగులో గల్లంతైన వ్యక్తి మృతి



**వెంకటాపురం(నూగూరు), జూలై 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోదాపురం పంచాయతీలో గల సీతారాంపురం గ్రామానికి చెందిన బోగ్గుల బండి(78) చేపలవేట కోసం పెదవాగు వద్దకు వెళ్ళాడు తన వద్ద గాలాల కోసం వాగులో దిగడంతో వాగు ఉద్రుతంగా ఉండి ప్రవాహనికి కొట్టుకుపోయాడు విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు, పోలీసులు ఏర్పాటు చేసిన బృందంతో వాగు వెంట మంగళవారం రాత్రి వరకు గాలించిన అచూకీ లభ్యంకాలేదు భుధవారం ఉదయం నుండి తిరిగి గాలింపు చర్యలు చేపట్టడంతో ఉదయాన్నే మృతదేహం లభ్యం అయింది. లభ్యమైన మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చేపలవేటకి అని వెళ్ళి మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి అధిక వర్షాలతో వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున తగిన జగ్రత్తలు తీసుకోవాలని చేపలవేటకు వెళ్ళద్దు అని పోలీసులు సూచించారు.

హెచ్ఎన్‌కే-13 రైటప్: బాదితులకు స్నాక్స్ అందిస్తున్న రావు పద్మ

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన రావు పద్మ

**ప్రభాతవార్త- హన్మకొండ:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 29వ, 49, 53వ డివిజన్ల పరిధిలోని, వడోస్‌కాలనీ, సమ్మయ్యనగర్, హంటర్‌రోడ్డు, సాయినగర్, ముంపుకు గురైన తదితర ప్రాంతాలను బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పరిశీలించారు. అనంతరం సంతోషిమాత గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి రఘు, జగన్, నాయకులు నర్సింగ్, పవన్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో కార్గిల్ విజయ్ దివాస్

### ఎక్స్‌సర్వీస్‌మెన్ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలో బుధవారం కార్గిల్ విజయ్ దివాస్‌ను ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కోసిని గ్రామంలోని అమరవీరులు సంతోష్ విగ్రహానికి పూలాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీయం ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగుల పిల్లలకు టిఫిన్ బాక్సులు అందజేశారు. అదే విధంగా 50 మంది వికలాంగుకలు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అసోసియేషన్



అధ్యక్షులు మాట్లాడుతూ ఎక్స్ సర్వీస్‌మెన్ సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేసి మాకు అండగా నిలిచినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె. శివ, జనరల్ సెక్రటరి సునిల్ మండల్, స్టేట్ కోఆర్డినేటర్ అబ్దుల్ నయీం, ఆర్గనైజింగ్ సెక్రటరి వినాయక్, అడ్వైజర్ మనోజ్ తివారి, విజయ్ కుమార్, అనురోధ్ సింగ్, అజయ్ సింగ్, కెన్నారామ్, నీరజ సింగ్, ఆడిటర్లు ముఖేష్ సింగ్, ఎండి అన్వర్, డి. శ్రీనివాస్, శివ ప్రసాద్, ఉత్తమ్, పురుష్తోం,పీటియూటిఎస్ మం డల



అధ్యక్షులు రతన్‌గైన్, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్‌తో మహిళలకు స్వయం ఉపాధి

### ... స్పర్శ ఫౌండేషన్ సీఈఓ కపిల్ కౌల్

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని స్పర్శ ఫౌండేషన్ సీఈఓ కపిల్‌కౌల్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో స్పర్శ ఫౌండేషన్ మరియు సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీఈఓ కపిల్‌కౌల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళలు, యువతులకు స్వయం ఉపాధి అందించాలనే ఉద్దేశ్యంతో కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్పర్శ ఫౌండేషన్ మరియు సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యమని అన్నారు. మహిళలు ఎవరిపైన ఆధార పడకుండా వారి కాళ్లపై వారు నిలబడి మహిళలు కూడా పారిశ్రామిక వేత్తలు కావాలని అన్నారు. మహిళలు కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం మనందరి బాధ్యత అని, మహిళలు చైతన్య వంతులు కావాలనేదే



ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరి శంకర్, ఏపీఎం ముక్తేశ్వర్, గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్, వీఓ సీఈఈ విద్యాభూషన్, అశోక్, సుశీల, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ బెల్ట్ షాపులను మూయించాలని ఎమ్మెల్యే కోరిన నాయకులు


*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



విచ్చలవిడిగా అక్రమ బెల్ట్ షాపులు నడిపిస్తున్న యాజమాన్యంపైన కఠిన చర్యలు తీసుకోవాలని తడుందెబ్బ, మానవ హక్కుల వేదిక నాయకులు కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను కోరారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వివిధ దుకాణంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడుతున్న నేపథ్యంలో తుడుందెబ్బ, మానవ హక్కుల వేదిక నాయకులు కలిసి అక్రమ బెల్ట్‌షాపులలో తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం సీసాలను ఆక్రమించి పోలీసు వారికి అప్పగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ స్పందిస్తూ ఎవరైనా ఎంతటి వారైనా అక్రమ బెల్ట్ షాపులను నడిపిస్తే వారిపైన కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కంబ్లే అతిష్, ఆదివాసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాక్ ఆనంద్‌రావు, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జగ్నక్ భరత్, విద్యార్థి సంఘం నాయకులు చిత్రు, మెస్రం భారత్, హన్మంతు, లచ్చు, గెడం భారత్, భీంరావు, రమేశ్, జలిం పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు మంత్రి అల్లోల పరామర్శ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని దిలావర్‌పూర్ గ్రామంలో ఇటీవల మాణిక్‌రావు చనిపోగా వారి కుమారుడు ఆనంద్‌రావు కుటుంబాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. అలాగే మామడ మండల కొరిటికల్ గ్రామంలో గురిడె రాజేంధర్ తల్లి నిన్న చనిపోగా,బద్దొజి గంగాధర్ ఇటీవల చనిపోగా, మెరుగు రంజిత్, గంగడి లస్మవ్వలు ఇటీవల మృతిచెందగా, పొన్కల్ గ్రామంలో ఇటీవల చనిపోయిన వారి వారి కుటుంబాలను బుధవారం మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### రోజువారి బస్సు పాసును సద్వినియోగం చేసుకోండి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

రోజువారి బస్సు పాసును సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ బస్ డిపో మేనేజర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి కొత్తగా టి9(30) రోజువారి బస్సు పాస్ ప్రవేశపెడ తున్నట్లు తెలిపారు. ఈ టికెట్ ధర 50 రూపాయలు ఉంటుందని, ఈ టికెట్టుతో పల్లె వెలుగు బస్సులతో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రయాణించవచ్చని తెలిపారు. 50 చెల్లిస్తే 3 కిలోలమీటర్ల పరిధిలో రానుపోను ప్రయాణించే వెసులుబాటు ఉంటుందని, ఈ టి9 టికెట్‌తో ఒక్కొక్కరికి 10 ర ఊపాయల నుంచి 30 రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. ఈ టి9 (30) టికెట్ పల్లె వెలుగు బస్ కండక్టర్ వద్ద అందుబాటులో ఉంటుందన్నారు.

### జిల్లా అదనపు కలెక్టర్‌గా దాసరి వేణు బాధ్యతల స్వీకరణ

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



జిల్లా అదపు కలెక్టర్(రెవెన్యూ)గా దాసరి వేణు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ బదిలీపై వెళ్లడంతో మహబూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల శాఖ స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి వేణు బదిలీపై కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అంశాలతో పాటు జిల్లాలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయడం, ఎన్నికల అంశాలపై దృష్టిసారిస్తానని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు సిడాం పోచయ్య, ప్రధాన కార్యదర్శి లింగాల రాజు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ నాయక్**

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబంలో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే రేఖ నాయక్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లాంటి పథకాలు ఆడబిడ్డలకు కొండంత భరోసానిస్తున్నాయని ఎమ్మెల్యే రేఖా నాయక్ కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ పోటే శోభాబాయి, సాయినాథ్, ఇంద్రవెల్లి సర్పంచ్ కోరెంగా గాంధారి, సుంకట్ రావ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజాద్, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, ఎంపీటీసీలు స్వర్ణలత మహేష్, కదం ఆశాబాయి, రాజేశ్వర్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, మాజీ జడ్పీటీసీ దేవుపూజే మారుతి, బీఆర్ఎస్ నాయకులు కేంద్రే శ్యామ్, శివాజీ పాల్గొన్నారు.

### డీసిఆర్‌బి సీఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



ఇటీవల సీఐగా పదోన్నతి పొందిన రమేష్ డిసిఆర్‌బి సీఐగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా ఎస్పీ కె.సురేష్ కు మార్‌ను మ ర్యాద పూర్వ కంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ ఆయనకు అభి నంద నలు తెలిపారు.

